


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 19-10-2026 | సంపుటి - 31 | సంచిక - 147 | రూ : 4 | పేజీలు: 8



భారత్ మాకు కీలక మిత్రదేశం

రష్యా ఆయిల్‌పై అమెరికా 2లో

- రష్యా ఇంధన కొనుగోళ్ల పై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు
- 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ ప్రభుత్వం
- భారత్ ఒక్కసారిగా మారడం కష్టమని అమెరికా వ్యాఖ్య
- భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని సంకేతాలు

నేడు ఫ్యూచర్‌సిటీలో

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

- పోలీసు కమిషనరేట్ భవనం ప్రారంభోత్సవం..
- గ్లోబల్ సమిట్ ఏర్పాట్ల పరిశీలన


హైదరాబాద్: భారత్ ఫ్యూచర్‌సిటీలో సోమవారం పలు అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. ఇబ్రహీంపట్నంలో కొత్తగా ఏర్పాటైన పోలీసు కమిషనరేట్ కార్యాలయ భవనాన్ని మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభిస్తారు. ఇక్కడ నెలకొల్పనున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సందర్శిస్తారు. డిసెంబరు 7 నుంచి 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్' ఏర్పాట్లను పరిశీలిస్తారు. సాయంత్రం 6 గంటలకు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలో నిర్మించనున్న 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం)' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.



న్యూయార్క్ ఏజీ రేసు

సరిత కోమటిరెడ్డి వెనుకంజ

- ప్రస్తుత ఏజీ లెటిటియా జేమ్స్ కంటే 13 పాయింట్లు వెనుకంజ
- నిధుల సేకరణ, ప్రజల్లో గుర్తింపు లేకపోవడం ప్రధాన సవాలు
- ట్రంప్ మద్దతున్న సరితకు మద్దతుగా రంగంలోకి దిగిన సూపర్ ప్యాక్ 2లో





క్యాన్సర్ చికిత్స మరింత చౌక

137 మందులపై భారీ ధరల కోత

- 137 క్యాన్సర్ మందులపై 30 శాతం ట్రేడ్ మార్జిన్ పరిమితి
- రోగులకు ఏటా రూ. 2,500 కోట్ల ఆదా అంచనా
- నవంబర్ 9 నుంచి అమల్లోకి కొత్త ధరలు

క్యాన్సర్ చికిత్సతో ఆర్థికంగా కుంగిపోతున్న రోగులకు కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద ఊరట కల్పించింది. అత్యంత కీలకమైన 137 రకాల క్యాన్సర్ నిరోధక మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికే పరిమితం చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఈ మందుల గరిష్ట చిల్లర ధరలు (ఎంఆర్‌పీ) 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ కొత్త ధరలు నవంబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) అక్టోబర్ 17న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. డ్రగ్స్ (ప్రైసెస్ కంట్రోల్) ఆర్డర్, 2013లోని తరువాయి 2లో

భారత్ ఆగ్రహం: దిగొచ్చిన వాన్స్

- హెచ్-1బీ వీసాదారులపై చేసిన 'బానిసలు' వ్యాఖ్యలపై వాన్స్ వివరణ
- నా మాటలు సరికావు, ఆ తప్పు తనదేనని అంగీకరించిన వైనం
- భారత్ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైన తర్వాత ఉపాధ్యక్షుడి స్పందన
- తన విమర్శ కంపెనీల విధానాలపైనే కానీ, ఉద్యోగులను ఉద్దేశించి కాదని స్పష్టీకరణ



హెచ్ 1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు) అని సంబోధిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆ పదప్రయోగం సరికాదని అంగీకరించారు. తన విమర్శ ఉద్యోగులను ఉద్దేశించి కాదని, అమెరికా కంపెనీలు అనుసరిస్తున్న వీసా విధానాలను లక్ష్యంగా చేసుకుని మాత్రమే అని స్పష్టం చేశారు. భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. సీబీఎస్ నిర్వహించిన ఒక టౌన్‌హాల్ కార్యక్రమంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. "నా మాటలు సరైనవి కావు, ఆ తప్పు నాదే" అని అంగీకరించారు. అమెరికన్లతో భర్తీ చేయలేని ఉద్యోగాలని చెప్పి, విదేశీ నిపుణులను నియమించుకుంటున్న కంపెనీల గురించే తాను మాట్లాడానని వివరించారు. వీసాపై ఆధారపడి పనిచేయడం వల్ల ఉద్యోగులు యాజమాన్యాల చేతిలో శక్తిహీనులుగా తరువాయి 2లో

గెలుపున్నా దక్కని గుర్తింపు

జేఏసీ డిమాండ్



- ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల గెలుపు సర్టిఫికెట్‌పై వివాదం
- ధ్రువపత్రం జారీలో కార్మిక శాఖ జాప్యం చేస్తోందని జేఏసీ విమర్శ
- ఎన్నికల మొదట్నుంచీ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపణ
- వెంటనే జోక్యం చేసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి

2లో



నితీశ్‌కు పీకే కితాబు 2లో

బీహార్ టాప్10 నేతల్లో ఒకరు

- నితీశ్ ఆరోగ్యంగా ఉన్నప్పుడు రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పనిచేశారన్న ప్రశంస
- వైశాలి పడవ ప్రమాద బాధితులతో దసరా జరుపుకుంటానని ప్రకటన
- కులం, మతం పక్కన పెట్టి ఓటెయ్యాలని ప్రజలకు పిలుపు

జన సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే), బీహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై తరువాయి 2లో

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మందగమనం..

తగ్గిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు!



- గతేడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో 15 శాతం తగ్గుదల
- పడిపోయిన బడ్జెట్, మధ్యశ్రేణి గృహాల అమ్మకాలు
- కోటి రూపాయల పైబడిన ఇళ్లకే కొనసాగుతున్న ఆదరణ
- మొత్తం లావాదేవీల విలువను నిలబెడుతున్న ప్రీమియం సెగ్మెంట్ 2లో

భారత్ ఆగ్రహం: దిగొచ్చిన వాన్స్

హెచ్1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు) అని సంబోధిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆ పదప్రయోగం సరికాదని అంగీకరించారు. తన విమర్శ ఉద్యోగులను ఉద్దేశించి కాదని, అమెరికా కంపెనీలు అనుసరిస్తున్న వీసా విధానాలను లక్ష్యంగా చేసుకుని మాత్రమే అని స్పష్టం చేశారు. భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. సీబీఎస్ నిర్వహించిన ఒక టౌన్‌హాల్ కార్యక్రమంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. "నా మాటలు సరైనవి కావు, ఆ తప్పు నాదే" అని అంగీకరించారు. అమెరికన్లతో భర్తీ చేయలేని ఉద్యోగాలని చెప్పి, విదేశీ నిపుణులను నియమించుకుంటున్న కంపెనీల గురించే తాను మాట్లాడానని వివరించారు. వీసాపై ఆధారపడి పనిచేయడం వల్ల ఉద్యోగులు యాజమాన్యాల చేతిలో శక్తిహీనులుగా మారుతున్నారని, ఉద్యోగం పోతే తమ దేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న భయంతో వారు ఫిర్యాదు చేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ బలహీనతను కంపెనీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని వాన్స్ ఆరోపించారు. ఈ నెల ప్రారంభంలో వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' అనే పదం అత్యంత అవమానకరమని, దీని వెనుక బాధాకరమైన చారిత్రక, వలసవాద నేపథ్యం ఉందని భారత్ స్పష్టం చేసింది. భారతీయ నిపుణులు అత్యంత విద్యావంతులని, నైపుణ్యం కలవారని, వారు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఆవిష్కరణలకు ఎనలేని సేవలందిస్తున్నారని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. తరతరాలుగా వలస వచ్చిన వారి వల్లే అమెరికా చరిత్ర రూపుదిద్దుకుందన్న విషయాన్ని కూడా నొక్కి చెప్పింది. కొన్ని ఐటీ సంస్థలను గ్రీన్ కార్డ్ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా జేడీ వాన్స్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ నిపుణులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత నిపుణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి. తాజాగా వాన్స్ వివరణతో ఈ వివాదం కొంత సద్దుమణిగినట్లు కనిపిస్తోంది.

న్యూయార్క్ ఏజీ రేసు

అమెరికాలో జరుగుతున్న న్యూయార్క్ అటార్నీ జనరల్ (ఏజీ) ఎన్నికల బరిలో నిలిచిన భారత సంతతి రిపబ్లికన్ అభ్యర్థి సరిత కోమటిరెడ్డి ఇంకా వెనుకంజలోనే ఉన్నారు. ప్రస్తుత అటార్నీ జనరల్, డెమోక్రాట్ పార్టీకి చెందిన లెటిటియా జేమ్స్‌తో పోలిస్తే ఆమె 13 పాయింట్లు వెనుకబడ్డారు. అక్టోబర్ 24 నుంచి ముందస్తు ఓటింగ్ ప్రారంభం కాగా, నిధుల సేకరణలో, ప్రజల్లో గుర్తింపు విషయంలో సరిత తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు నిర్వహించిన సీనా పోల్ సర్వే ప్రకారం, లెటిటియాకు 52 శాతం మంది ఓటర్ల మద్దతు లభించగా, సరిత కోమటిరెడ్డికి 39 శాతం మద్దతు ఉన్నట్లు తేలింది. ఆగస్టులో వీరి మధ్య 18 పాయింట్ల వ్యత్యాసం ఉండగా, అది ఇప్పుడు 13 పాయింట్లకు తగ్గడం గమనార్హం. అయినప్పటికీ, రాష్ట్రంలోని మూడింట రెండొంతుల మంది ఓటర్లకు సరిత పేరు కూడా తెలియకపోవడం ఆమెకు ప్రతికూలంగా మారింది. ముఖ్యంగా న్యూయార్క్ నగరంలో జేమ్స్ ఆధిక్యం 7120 నుంచి 6226కు తగ్గింది. నిధుల విషయంలో వీరిద్దరి మధ్య భారీ అంతరం ఉంది. అక్టోబర్ 5 నాటి నివేదికల ప్రకారం, లెటిటియా జేమ్స్ వద్ద 6.2 మిలియన్ డాలర్ల నిధులు ఉండగా, సరిత వద్ద కేవలం 3,23,000 డాలర్లు మాత్రమే ఉన్నాయి. సరితకు గీతా కోమటిరెడ్డి అత్యధికంగా 3,97,412 డాలర్లు విరాళం ఇవ్వగా, వివేక్ రామస్వామి వంటి వారు కూడా విరాళాలు అందించారు. ఈ నిధుల అంతరాన్ని పూడ్చేందుకు 'స్ట్రాంగ్ అండ్ సేఫ్ న్యూయార్క్' అనే సూపర్ ప్యాక్ ముందుకు వచ్చింది. సరితకు మద్దతుగా ఏడు అంకెల భారీ మొత్తాన్ని ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఉన్న సరిత కోమటిరెడ్డి, ఫెడరల్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. ఇటీవలే జరిగిన ఏకైక డిబేట్‌లో ఆమె జేమ్స్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "గత ఎనిమిదేళ్లుగా, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తి ఆ కుర్చీలో కూర్చున్నారు" అని సరిత ఆరోపించారు. దీనికి జేమ్స్ ప్రచార బృందం స్పందిస్తూ.. సరిత "ట్రంప్ చేతిలో ఎంపికైన అభ్యర్థి" అని, ఆయన మిత్రులే ఆమె ప్రచారానికి నిధులు సమకూరుస్తున్నారని విమర్శించింది. న్యూయార్క్‌లో 60 లక్షల మంది డెమోక్రాట్ ఓటర్లు ఉండగా, రిపబ్లికన్ల సంఖ్య 28 లక్షలు మాత్రమే. 2002 నుంచి ఇక్కడ ఏ రిపబ్లికన్ అభ్యర్థి రాష్ట్రవ్యాప్త ఎన్నికల్లో గెలవలేదు. ఈ నేపథ్యంలో, డెమోక్రాట్ల కంచుకోటలో సరిత కోమటిరెడ్డి గెలుపు అంత సులభం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నవంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి.

మున్సిపల్ ఎన్నికలు
కూటమి సీట్ల లెక్క తేలింది!

జనసురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే), బీహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించారు. బీహార్ చరిత్రలోనే అత్యంత సమర్థవంతమైన, సమాజం పట్ల శ్రద్ధ ఉన్న పది మంది ఉత్తమ నేతల్లో నితీశ్ ఒకరని అభివర్ణించారు. వైశాలిలో బీహార్ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్ గురించి పీకే మాట్లాడుతూ, "ఆయన ఆరోగ్యంగా, చురుకుగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేశారు. అయితే, ఆయన అనారోగ్యంతో ఉన్న సమయంలో ఇతరులు ఆయన పేరుతో ప్రభుత్వాన్ని నడిపారు. ఆ సమయంలో జరిగిన అనేక అవకతవకలను నేను వ్యతిరేకించాను" అని గుర్తుచేశారు. జేడీయూ ఎమ్మెల్యే అనంత్ సింగ్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలోనూ నితీశ్‌ను సమర్థిస్తూ, ఆయనను ఒక వివేకవంతమైన నాయకుడిగా అభివర్ణించారు. పాట్నా గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో నితీశ్‌కు బలమైన మద్దతు ఉంది. ఈ నేపథ్యంలో ఆ ఓటర్లను ఆకట్టుకునే వ్యూహంలో భాగంగానే పీకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. గతంలో నితీశ్‌కు అత్యంత సన్నిహితుడిగా, జేడీయూ జాతీయ ఉపాధ్యక్షుడిగా పీకే పనిచేసిన విషయం తెలిసిందే.

ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు.. 143 ఏళ్ల చారిత్రక భవనానికి నిప్పు

ఫ్రాన్స్‌లో పెరుగుతున్న జీవన వ్యయానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఈ ఆందోళనల్లో భాగంగా 143 ఏళ్ల నాటి చారిత్రక లిమోజెస్ టౌన్ హాల్ భవనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో భవనం చాలా వరకు ధ్వంసమైంది. ఈ భవనానికి 1873లో నిర్మాణం ప్రారంభం కాగా, 1883లో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ భవనం ఫ్రాన్స్‌లో చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. ముసుగులు ధరించిన కొందరు ఆందోళనకారులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. మంటల కారణంగా భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని, బయటి భాగంలో మూడింట రెండొంతులు నాశనమైందని వెల్లడించారు. ఇది దేశ వారసత్వ సంపదకు జరిగిన ఘోర విపత్తు అని స్థానిక ప్రిఫెక్ట్ మారిస్ బరేట్ ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, పాఠశాలల్లో పరిస్థితులకు వ్యతిరేకంగా లక్షలాది మంది మొదట శాంతియుతంగా ప్రదర్శనలు చేపట్టారు. అయితే, పారిస్‌తో పాటు మార్సెల్, లియోన్, లిల్లే వంటి నగరాల్లోనూ ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు లూటీలకు, దహనకాండలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 1200 మందిని అదుపులోకి తీసుకున్నామని, 150 మందికి పైగా పోలీసులు గాయపడ్డారని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఈ హింసను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తీవ్రంగా ఖండించారు. "మన గణతంత్రంలో హింసకు తావులేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో నెలకొన్న అశాంతికి వలస విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. "వైవిధ్యం, కరుణ పేరుతో పాశ్చాత్య ఉదారవాదులు మూడో ప్రపంచ దేశాలను ఫ్రాన్స్ వంటి దేశాల్లోకి దిగుమతి చేసుకున్నారు. కానీ, వారిని కలుపుకుపోవడం వంటి ప్రాథమిక ప్రశ్నలను విస్మరించారు" అని వ్యాఖ్యానించారు. మరిన్ని చారిత్రక కట్టడాలు కాలిపోకముందే ఫ్రాన్స్ ఈ ఆందోళనలను ఆపాలని, అమెరికాలో కాంగ్రెస్ డెమోక్రాట్లు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనని ఆయన హెచ్చరించారు.

భారత్ మాకు కీలక మిత్రదేశం: రష్యా ఆయిల్‌పై అమెరికా

భారత్ అమెరికాకు అత్యంత ముఖ్యమైన మిత్రదేశమని, ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడటాన్ని ఒక్క రోజులో మార్చుకోవడం కష్టమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వ్యాఖ్యానించారు. రష్యా నుంచి భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు అమెరికా తాత్కాలిక ఊరట కల్పిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రుబియో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై విధించిన ఆంక్షల చట్టం నుంచి భారత్ సహా కొన్ని దేశాలకు 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం 'లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్' కింద ఈ వెయివర్‌పై సంతకం చేశారు. ఈ చట్టం ప్రకారం, రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే టాప్ 5 దేశాల (భారత్, చైనా సహా) నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం ఉంది. అయితే, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ఈ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేశారు. శనివారం వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన మార్కో రుబియో, ఈ నిర్ణయం వెనుక గల కారణాలను వివరించారు. "ఈ ఆంక్షలు కేవలం రష్యాపైనే కాదు. భారత్ వంటి ఇతర దేశాలపైనా టారిఫ్‌ల రూపంలో ప్రభావం చూపుతాయి. అందుకే అధ్యక్షుడు 60 రోజుల సమయం తీసుకుని, ప్రపంచ, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని భావిస్తున్నారు" అని తెలిపారు. భారత్ ఇంధన వనరులను వైవిధ్యపరుచుకుంటున్నప్పటికీ, రష్యా నుంచి ఇంకా గణనీయమైన మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని, ఇది ఒక్కరోజులో మారే ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చౌకగా ముడి చమురు లభించడంతో భారత్ భారీగా దిగుమతులను పెంచుకుంది. ప్రస్తుతం భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. అయితే, తమ ఇంధన భద్రత కోసం వివిధ దేశాల నుంచి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోళ్లు జరుపుతామని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్, భారత్ పర్యటనలో ఉన్న రుబియో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమై, జామ్‌నగర్‌లోని రిఫైనరీని సందర్శించనున్నారు. ఈ 60 రోజుల అధ్యయనం తర్వాత అమెరికా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఈ మినహాయింపు భారత్‌కు ఉపశమనం కలిగించినప్పటికీ, భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

క్యాన్సర్ చికిత్స మరింత చౌక: 137 మందులపై భారీ ధరల కోత

క్యాన్సర్ చికిత్సతో ఆర్థికంగా కుంగిపోతున్న రోగులకు కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద ఊరట కల్పించింది. అత్యంత కీలకమైన 137 రకాల క్యాన్సర్ నిరోధక మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికే పరిమితం చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఈ మందుల గరిష్ట చిల్లర ధరలు (ఎంఆర్‌పీ) 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ కొత్త ధరలు నవంబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) అక్టోబర్ 17న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. డ్రగ్స్ (ప్రైసెస్ కంట్రోల్) ఆర్డర్, 2013లోని పారా 19 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, తయారీదారు నుంచి వినియోగదారుడికి చేరే క్రమంలో స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు, రిటైలర్ల లాభం కలిపి గరిష్టంగా 30 శాతానికి మించకూడదు. ఈ నిర్ణయంతో రోగులకు ఏటా సుమారు రూ. 2,500 కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిపుణుల కమిటీ సిఫార్సు చేసిన 137 మందుల జాబితాలో నివోలుమాబ్, బెవాసిజుమాబ్, అటెజోలిజుమాబ్, ఓలపారిబ్, డెనోసుమాబ్, పెగ్‌ఫిల్‌గ్రాస్టిమ్, ఎన్‌జలుటమైడ్ వంటి ఖరీదైన ఔషధాలు ఉన్నాయి. బ్రాండెడ్, జనరిక్, దేశీయ, దిగుమతి చేసుకున్న, పేటెంట్ ఉన్న, పేటెంట్ లేని అన్ని రకాల మందులకు ఈ నిబంధన వర్తిస్తుంది. క్యాన్సర్ మందుల అధిక ధరలపై సుప్రీంకోర్టు సైతం ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. గతంలో 2019లో కూడా 42 క్యాన్సర్ మందులపై ఇదే తరహాలో ట్రేడ్ మార్జిన్‌ను నియంత్రించడం ద్వారా ధరలను గణనీయంగా తగ్గించారు. ఈ ఆదేశాల ప్రకారం, ఔషధ తయారీదారులు 7 రోజుల్లోగా సవరించిన ధరల జాబితాను ఎన్‌పీపీఏకి సమర్పించి, తమ వెబ్‌సైట్లలో ప్రచురించాలి. రిటైలర్లు, ఆసుపత్రులు తప్పనిసరిగా కొత్త ధరలనే వసూలు చేయాలని, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్లు దీన్ని పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది.

గెలుపున్నా దక్కని గుర్తింపు: జేఏసీ డిమాండ్

టీజీఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన తమకు ధ్రువీకరణ పత్రం (విక్టరీ సర్టిఫికెట్) అందజేయడంలో కార్మిక శాఖ జాప్యం చేస్తోందని టీజీఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపించింది. ఎన్నికల్లో గెలుపొందిన తమకు వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నేతలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ)లతో కూడిన జేఏసీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి అనేక రోజులు గడుస్తున్నా కార్మిక శాఖ అధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా అనవసరంగా ఆలస్యం చేస్తున్నారని జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే కార్మిక శాఖ అధికారులు తమకు అడ్డంకులు సృష్టిస్తున్నారని జేఏసీ నేతలు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. కార్మిక శాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగానే తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని నేతలు స్పష్టం చేశారు.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మందగమనం.. తగ్గిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు!

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ జోరుకు సెప్టెంబర్ నెలలో కాస్త బ్రేకులు పడ్డాయి. గృహాలకు సంబంధించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల సంఖ్యలో గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన తగ్గుదల నమోదైంది. అయితే, కోటి రూపాయలకు పైబడిన ప్రీమియం ఇళ్ల సెగ్మెంట్ మాత్రం స్థిరమైన డిమాండ్‌తో మార్కెట్‌కు కొంత ఊరటనిచ్చింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ల శాఖ డేటాను విశ్లేషించి ఈ వివరాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2026 సెప్టెంబర్‌లో హైదరాబాద్ (హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు కలిపి) పరిధిలో 5,620 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గతేడాది ఇదే నెలలో నమోదైన 6,612 రిజిస్ట్రేషన్లతో పోలిస్తే ఇది 15 శాతం తక్కువ. అదేవిధంగా, లావాదేవీల విలువ కూడా 7 శాతం తగ్గి, రూ.4,804 కోట్ల నుంచి రూ.4,487 కోట్లకు చేరింది. ఆగస్టు 2026 నెలతో పోల్చినా కూడా రిజిస్ట్రేషన్లలో 5 శాతం క్షీణత కనిపించింది.

*** బడ్జెట్ ఇళ్లపై ప్రభావం, ప్రీమియం సెగ్మెంట్ నిలకడ**

ఈ తగ్గుదల ప్రధానంగా బడ్జెట్, మధ్యశ్రేణి గృహాల విభాగంలో ఎక్కువగా కనిపించింది. ₹50 లక్షల లోపు విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏకంగా 20 శాతం పడిపోగా, రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ఉన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు 6 శాతం తగ్గాయి. అయితే, దీనికి పూర్తి భిన్నంగా ప్రీమియం సెగ్మెంట్ నిలకడగా రాణించింది. కోటి రూపాయలకు పైబడిన విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు 12 శాతం తగ్గినా, వాటి లావాదేవీల విలువలో క్షీణత కేవలం 2 శాతంగానే ఉండటం గమనార్హం.

వైజాగ్ డేటా సెంటర్: అదానీ-గూగుల్ కీలక నిర్ణయం

ఆంధ్రప్రదేశ్‌ను కీలక డేటా హబ్‌గా మార్చే దిశగా చేపట్టిన ప్రాజెక్టులలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నారు. విశాఖపట్నంలో అదానీ కనెక్ట్స్, గూగుల్ సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ డేటా సెంటర్లలో నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు అత్యాధునిక ఎయిర్‌కూల్డ్ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ముదసర్లోవ, తర్లువాడ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపస్‌లలో ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. సాధారణంగా డేటా సెంటర్ల నిర్వహణకు, కూలింగ్ వ్యవస్థలకు భారీ పరిమాణంలో మంచినీరు అవసరమవుతుంది. అయితే, దీనికి భిన్నంగా ఎయిర్‌కూలింగ్ టెక్నాలజీని వాడటం ద్వారా నీటి అవసరాన్ని దాదాపుగా తొలగించనున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటిలో కలిపి మొత్తం మంచినీటి వినియోగం ఒక ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్ పరిమాణం కంటే తక్కువగానే ఉంటుందని అంచనా. ఇందులో కూడా 80 శాతం నీటిని కేవలం ఉద్యోగుల సౌకర్యాలు, వంటగదులు, పచ్చదనం పెంపకం వంటి అవసరాలకే కేటాయించనున్నారు. ఈ ప్రాజెక్టులు ముదసర్లోవ రిజర్వాయర్, కంబాలకొండ వన్యప్రాణుల అభయారణ్యం సమీపంలో ఉండటంతో నీటి వనరులపై ప్రభావం చూపుతాయనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో, గృహ అవసరాలకు వినియోగించే నీటి వనరులపై ఆధారపడకుండా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ వాటర్ కనెక్షన్ల ద్వారానే నీటిని సేకరించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అంతేకాకుండా, 'జీరో డిశ్చార్జ్' విధానాన్ని పాటిస్తూ, ప్రాజెక్టులో వెలువడే మురుగునీటిని ఆన్‌సైట్ ప్లాంట్‌లో శుద్ధి చేసి, ఇరిగేషన్, ఫ్లషింగ్ వంటి అవసరాలకు తిరిగి వినియోగిస్తారు. శుద్ధి చేసిన నీటిని కూడా ముదసర్లోవ రిజర్వాయర్‌లోకి వదిలే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎడ్జ్‌కనెక్ట్స్ సంస్థల జాయింట్ వెంచరే ఈ అదానీ కనెక్ట్స్. గూగుల్‌తో కలిసి దాదాపు 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తోంది. ఈ ప్రాజెక్టులతో పాటు రిలయన్స్, ఎయిర్‌టెల్ వంటి సంస్థల కార్యకలాపాలతో విశాఖపట్నం త్వరలో దేశంలోనే ఒక ముఖ్యమైన డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) హబ్‌గా మారనుంది.

ప్రజల సౌకర్యమే ప్రధాన లక్ష్యం

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా జాతీయ రహదారి పై బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద సులభ కాంప్లెక్స్ నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ నిర్వహించారు. చుట్టుపక్కల మండలాల నుంచి బోథ్ ఎక్స్ రోడ్డుకు వచ్చే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలమని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా ఈ సులభ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దీనివల్ల బోథ్ ఎక్స్ రోడ్డు మీదుగా ప్రయాణించే ప్రజలకు, చుట్టుపక్కల మండలాల నుంచి



వచ్చే వారికి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇప్పటికే బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద రాత్రి వేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, రెండు రోజుల్లో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పనులు కూడా ప్రారంభమయ్యాయి. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ కార్యక్రమం బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్,సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి,శ్రీధర్ రెడ్డి,గులాబ్,రూప్చంద్,సుజిల్, రాంచందర్,అధికారులు,కార్యకర్తలు ఉన్నారు.

క్రీడలతో.. యువతకు మంచి భవిష్యత్తు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం నామాపూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థిని గూడెపు వంశీక క్రికెట్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ముస్తాబాద్ ఎస్ ఐ జ్యోతి వంశీకను ఘనంగా సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమని పేర్కొంటూ, యువత క్రీడా రంగంలో ఆసక్తితో ముందుకు సాగి ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీటీ ఉపాధ్యాయుడు గూడెపు రమేష్, జిల్లాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నవశక్తి దుర్గా ఆలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : మావల మండలం దుర్గానగర్ లోని శ్రీ నవశక్తి దుర్గా ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గర్భగుడిలో శ్రీ దుర్గా మాతను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం అర్చకులు ఆయనను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణు, ఆలయ పూజారులు కిషన్ మహారాజ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ అమ్మవారి సన్నిధిలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు



ప్రజాస్ఫూర్తి,భైంసా:నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రజా ట్రస్ట్ చైర్మన్,సీనియర్ బీజేపీ నాయకులు బోస్లే మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో రానున్న వేసవిలో కరువు పరిస్థితులు తలెత్తకుండా,ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు అనుకూల పరిస్థితులు ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

గాంధీ కాలనీలో కుంకుమార్చన ... భక్తి పారవశ్యంలో భక్త జనం



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం :మండల పరిధిలోని రామాంజనేయ కాలనీ గ్రామంలో గల గాంధీ కాలనీ ఏర్పాటుచేసిన దీవి శరన్నవరాత్రులలో భాగంగా దుర్గామాత మండపంలో కుకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుకుమార్చనతో భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు . ఈ సందర్భంగా మండప ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది . అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, భక్తులు ,మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ



కూకట్‌పల్లి,ప్రజాస్ఫూర్తి : దసరా పండుగను పురస్కరించుకుని బీజేపీ సీనియర్ నాయకులు డా. కొరదల నరేష్ జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. పండుగ వేళ పారిశుధ్య కార్మికుల పట్ల గౌరవాభిమానాలను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతిరోజూ ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం వారు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎండ, వాన అనే తేడా లేకుండా తమ విధులను నిర్వర్తిస్తూ నగర పరిశుభ్రతకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు.దసరా వంటి పర్వదినాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని, పండుగ సమయంలో కార్మికులకు అండగా నిలవడం, వారిలో ఆత్మీయతను పెంపొందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. సమాజానికి నిస్వార్థంగా సేవలందించే పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి కృషిని గుర్తించడం ద్వారా మరింత ప్రోత్సాహం అందించినట్లవుతుందని తెలిపారు. పండుగల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె.వి. లావణ్య, మౌనిక, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

మహా గౌరీ అలంకారంలో జ్ఞాన సరస్వతి అమ్మవారు



ప్రజాస్ఫూర్తి,భైంసా:బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎనిమిదో రోజు అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.నవరాత్రుల్లో ఎనిమిదో రోజున మహాగౌరి అమ్మవారిని పూజించడం విశేషం. తెల్లని కాంతితో ప్రకాశించే అమ్మవారు నాలుగు చేతులతో, త్రిశూలం, డమరుకం ధరించి, అభయ, వరద ముద్రలతో భక్తులకు దర్శనమిస్తారని పురాణ ప్రతీతి.తెల్లని వృషభ వాహనంపై కొలువుదీరే మహాగౌరి అమ్మవారిని పూజించడం వల్ల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా కన్యాపూజకు విశేష ప్రాధాన్యత ఉంది. వివాహం కాని యువతులు, కన్యలు మహాగౌరి అమ్మవారిని తెల్లని పూలతో పూజిస్తే విశేషఫలి

రాక్ హిల్స్ కాలనీలో మహా అన్నదాన ప్రసాద వితరణ



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :నల్లగొండ నగరం 32వ డివిజన్ రాక్ హిల్స్ కాలనీలోఅత్యంత వైభవంగా నిర్వహిస్తున్నశ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి దంపతులు పాల్గొని,పంచామృతాలతో, పసుపు, కుంకుమ చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో,అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. పూలమాలలతో అమ్మవారిని అలంకరించి దూప దీప నైవేద్యాలతో పూజించారు. అర్చకులుకంచర్ల దంపతులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందచేసి వేదాశీర్వచనం చేసారు.అనంతరం తాము దాతగాభక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు.ఈ సందర్భంగా కంచర్లఅమ్మవారు ప్రజలందరినీ తమ కరుణాకటాక్ష వీక్షణాలతో కరుణించాలని ప్రార్థించినట్లు తెలియజేశారు.నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్ పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్ మాజీ కౌన్సిలర్ లు గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి,రావుల శ్రీనివాసరెడ్డి మిర్యాల యాదగిరి, పెరిక కరణ్ జయరాజ్, అనిల్ నాయక్, గాదె వివేక్ రెడ్డి,కోట్ల అశోక్ రెడ్డి, కత్తుల కాశీ రాములు,రవీంద్ర చారీ బాచుపల్లి కోటేశ్వర్ రావు, విమలమ్మ, ఝాన్సీ,తదితరులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులతో కలిసి పాల్గొన్నారు.

సద్దల చెరువు చౌరస్తాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు చౌరస్తాలో సద్దల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలు పాల్గొని మహిళలకు బతుకమ్మపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మహిళలు బతుకమ్మ ఆడటానికి వీలుగా ప్రతి వార్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈసారి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. బతుకమ్మ చౌరస్తాలో లైటింగ్ సౌకర్యంతో పాటు డీజిల్ కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మల వద్ద ఆడి పాడి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బతుకమ్మ వేడుకలకు పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు అడుగడుగున తనిఖీలు చేస్తూ మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడం పట్ల మహిళలు సంతోషము వ్యక్తం చేశారు. మహిళలు బతుకమ్మ ఆడటానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన మున్సిపాలిటీకి పలువురు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీవుల్లా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ గునగంటి హేమ సతీష్, నాయకులు చింతమల్ల రమేష్, ముదిరెడ్డి రమణారెడ్డి, నేరెళ్ల మధు , రాచకొండ శ్రీనివాస్, తండు శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మెడికల్ సీటు సాధించిన కేతన్ కు అభినందనలు

*** చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామానికి చెందిన ఇస్లావత్ జగన్ కౌసల్య దంపతులు కుమార్తె స్వప్న సంపత్ దంపతుల కుమారుడు కేతన్ కు ఎంబీబీఎస్ వైద్య విద్యకు మెడికల్ సీటు సాధించడం పట్ల సీపీఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి, విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి అభినందించారు. పట్టుదల, కృషి, అంకితభావంతో వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని ఆయన అంటూ , భవిష్యత్తులో ఉన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేసి, వైద్యునిగా పేద ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కేతన్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని , కేతన్ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ వాసులు , బంధువులు , శ్రేయోభిలాషి పాల్గొన్నారు .

పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా వెంకటేశ్వర రావు



కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి:పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా కూకట్ పల్లి కి చెందిన ఎం.వెంకటేశ్వర రావు నియమితులైయ్యారు. ఇటీవల సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ లో కూకట్ పల్లి మండలం అల్విన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర రావుకు చోటుదక్కింది. కూకట్ పల్లి చెందిన వెంకటేశ్వర రావు రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావడం పట్ల కూకట్ పల్లి టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తాను రాష్ట్ర కమిటీ కి ఎన్నిక కావడానికి సహకరించిన ఉపాధ్యాయులదరికి, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఎంసీ వైస్ చైర్మన్



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం:చుంచుపల్లి మండలం లోని విద్యానగర్ కాలనీ లో వాసిరెడ్డి మురళి స్వగృహం దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బానోత్ జనార్ధన్ విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆయన ప్రార్థించారు. ఆలయంలో భక్తులు కూడా అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు బానోత్ రవికుమార్ , సల్ల వేణు , పంచాయితీ శానిటేషన్ సూపర్వైజర్ దుర్గాప్రసాద్ , మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జీతాలు తగ్గించడం అన్యాయం: కవిత

బంజారాహిల్స్: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల జీతాలు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 1195 జారీ చేయటం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆమె ఎన్‌హెచ్‌ఎం ఐకాస నేతలతో కలిసి మాట్లాడుతూ..'' రాష్ట్రవ్యాప్తంగా 17వేల మంది ఉద్యోగులుంటే..వారిలో కొందరికి రూ.4వేలు 5వేల వేతనం తగ్గించారు. ద్రవ్యోల్బణం పెరుగుతుంటే జీతాలు తగ్గిస్తారా? సీఎం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. వెంటనే వారి జీతాలు పెంచడంతో పాటు వారిని క్రమబద్ధీకరించాలి'' అని డిమాండ్ చేశారు.

కన్నీళ్లు, నవ్వులు కలబోసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆద్యంతం భావోద్వేగాలకు వేదికగా మారింది. కితవారిగూడెం గ్రామంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో సుమారు 27 ఏళ్ల తర్వాత కలుసుకున్న క్లాస్మేట్ ల సమ్మేళనంలో నవ్వులు... కన్నీళ్లు కలబోసుకున్నాయి. 1998 99 విద్యా సంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి తరగతి గదిలోని తీపి చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రయోజకులైన తోటి స్నేహితులను చూసి ఆనందపడ్డారు. అదే సందర్భంలో భౌతికంగా దూరమైన క్లాస్మేట్లను తలచుకుని భావోద్వేగం చెందారు. అంతేకాకుండా తమకు పాఠాలు నేర్పించి మృతి చెందిన ఉపాధ్యాయులకు కూడా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చదువు చెప్పిన గురువును, ఆడుకున్న బెంచీని మదికి తెచ్చుకున్నారు. ఒకప్పుడు తరగతి గదిలో



అల్లరి చేసిన సహచర స్నేహితులతో ఇప్పుడు ఆనంద భాష్పాలతో కౌగిలించుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం హాజరైన ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకుంది. ఇందులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా వివిధ రంగాల్లో వివిధ హోదాల్లో స్థిరపడిన వాడి నుండి, అదే ఊరిలో వ్యవసాయం చేసుకుంటున్న రైతు వరకు అందరూ ఉన్నారు. హోదాలు వేరైనా, అందరి కళ్లలో మాత్రం ఒకటే భావం మనం స్నేహితులమని. వారంతా ప్రస్తుతం ఏం చేస్తున్నారు ఎక్కడ ఉంటున్నారు వారి యొక్క కుటుంబ వివరాలు తెలియజేసుకున్నారు అనంతరం తమ నుండి దూరమైన సహచర విద్యార్థుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. తమ స్నేహితులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న ప్రస్తుత నిర్వహిస్తున్న వాట్సప్ గ్రూపులో తెలియజేయాలని కోరారు. స్నేహితులను ఆదుకునేందుకు తామంతా ముందుంటామని మూకుమ్మడిగా తీర్మానించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మరియు వివిధ అనారోగ్యాలతో గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్నేహితులను ఆదుకునేందుకు కొంత మొత్తాన్ని సేకరించి వారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి అంజయ్య, పెండెం రాంబాబు ,వట్టికూటి అంజయ్య ,బత్తిని ఎల్లేశ్వర్ ,బత్తిని అంజయ్య ,బత్తిని పుల్లయ్య ,పాష ,సురేష ,నాగేశ్వరరావు ,వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి ,ఆనందబాబు ,బానోతు శ్రీను,బొల్లెపల్లి శైలజ ,కనకదుర్గ ,రమాదేవి ,రమణ ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

కంచర్ల జన్నారెడ్డిని పరామర్శించిన గుత్తా



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ:ఉరుమడ్ల గ్రామానికి చెందిన తన స్నేహితుడు, బంధువు శ్రీ కంచర్ల జెన్నారెడ్డి గారిని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఇటీవల గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందిన కంచర్ల జెన్నారెడ్డి కి వైద్యులు హార్ట్ స్టెంట్ అమర్చిన విషయం తెలుసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జెన్నారెడ్డి తో ఆప్యాయంగా మాట్లాడి, ఆయన ఆరోగ్య పరిస్థితి, చికిత్స అనంతరం తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఆరా తీశారు.

సిరిసిల్ల ప్రజలందరినీ చల్లంగా చూడాలి

*** అమ్మవారిని వేడుకున్న కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: సిరిసిల్ల నియోజక వర్గ ప్రజలందరినీ చల్లంగా చూడాలని కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో శ్రీ దేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని ఆదివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు, రైతులందరినీ సుబిక్షంగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్ట రక్షణ పై అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్ట రక్షణ కోసం అవగాహన పోస్టర్లను ఆదివారం స్థానిక ఎఫ్డిఓ కార్యాలయంలో ఎఫ్డీఓ ఎం.రామ్మోహన్, అటవీ శాఖ సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఫ్డీఓ మాట్లాడుతూ.. పాలపిట్టలను బంధించడం, వన్యప్రాణి చట్టరీత్యా నేరమన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని పాలపిట్టను ప్రదర్శించడం వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం, తాళ్లపేట, ఎఫ్ ఆర్ ఓ లు షేక్ బాబా ఖాదర్ వలీ,జి.వికాస్, డి ఆర్ ఓ పి.మమత,ఫారెస్ట్ ఎఫ్ ఎస్ ఓ, ఎఫ్ బి ఓ లు శేషారాంనాయక్,రవినాయక్,రహిమోద్దిన్ అటవీ శాఖ సిబ్బంది షమీమోద్దీన్,క్రాంతి,వై.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ మున్సిపల్ నిధులదే : వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్



జిన్నారం,ప్రజాస్ఫూర్తి: జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ కాంగ్రెస్ ప్రభుత్వ నిధులతో కాదని, మున్సిపల్ జనరల్ ఫండ్‌తోనే నిర్మించామని గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు.ఘాట్ నిర్మాణాన్ని కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కట్టిన పన్నుల సొమ్ము మున్సిపల్ జనరల్ ఫండ్ తోనే ఈ పని జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని విమర్శించారు. ప్రజల సొమ్ముతో చేసిన పనులపై రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని ఆయన తెలియజేసారు

చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్: కేంద్రప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో వారికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ముంబయిలోని రాజ్‌భవన్ రోడ్‌లోని సేవామైదాన్ ప్రభాదేవి సర్కిల్‌లో జరిగిన ఓబీసీ వికాస్ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ''బీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే బీసీల సమస్యలు పరిష్కారం కావాలి. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తొలిసారిగా జనగణన చేపడుతోంది. అందులో కులగణన ద్వారా బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకోవాలి.

ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం..

గుంతలను తప్పించబోయి బోల్తాపడిన కారు

*** రహదారిపై గుంతలతో వాహనదారులకు ఇబ్బందులు.. ఒకరికి గాయాలు**



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఏర్పడిన గుంతలను తప్పించబోయిన కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో కారును నడుపుతున్న కుమార్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. గరిడేపల్లి నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న కారు, పొనుగోడు గ్రామ శివారులోని పొనుగోడు నుంచి మర్రికుంట వెళ్లే మార్గంలో రహదారిపై ఏర్పడిన గుంతలను తప్పించబోయింది. ఈ క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ప్రమాదాన్ని గమనించిన వాహనదారులు వెంటనే స్పందించి కారులో ఉన్న కుమార్‌ను బయటకు తీసుకొచ్చారు.సమాచారం అందుకున్న ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

గుంతలమయంగా రహదారి


గరిడేపల్లి నుంచి సూర్యాపేటకు వెళ్లే రహదారి పలుచోట్ల గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారిపై గుంతలను పూడ్చాలని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వాహనదారుల పాలిట శాపంగా మారుతోందని విమర్శిస్తున్నారు.

*** తాత్కాలిక మరమ్మతులకే పరిమితం**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పర్యటనలు ఉన్న సమయంలో మాత్రమే రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, ఆ తర్వాత పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రహదారిపై గుంతల కారణంగా ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి, శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉప్పరి గడ్డ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

*** ఎమ్మెల్యే చొరవతో తీరిన తాగునీటి ఎద్దడి**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:ఉప్పరి గడ్డ గ్రామంలో వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవడంతో నీటి కొరతతో అల్లాడుతున్న గ్రామస్తుల కష్టాలు తీరాయి. గ్రామంలో ఎదురవుతున్న తాగునీటి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక సర్పంచ్ చందు నాయక్ ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. గ్రామంలోని తాగునీటి ఇబ్బందులను వివరించి, వెంటనే నీటి వసతి కల్పించాలని విన్నవించారు. సర్పంచ్ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తక్షణమే సానుకూలంగా స్పందించారు.సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే, ఆలస్యం చేయకుండా తన సొంత నిధులతో నీటి సరఫరాకు కావలసిన ఏర్పాట్లను చేయించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించారు. ఎమ్మెల్యే సత్వర స్పందనతో తమ గ్రామానికి నీటి తిప్పలు తప్పడంతో ఉప్పరి గడ్డ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించి తమ కష్టాలను తీర్చిన ఎమ్మెల్యేకి, కృషి చేసిన సర్పంచ్ చందు నాయక్ లకు ఉప్పరి గడ్డ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ఉప సర్పంచ్ తిరుపతయ్య, స్థానికులు దగ్గరుండి బోరు వేయించారు.

వైష్ణవి దుర్గా దేవాలయంలో ఘనంగా దసరా ఉత్సవాలు

*** నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు**





జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్ సీసాలబస్తీలో గల వైష్ణవి దుర్గా దేవాలయ ప్రాంగణంలో శ్రీజయగురు నవ దుర్గ సేవా సమితి,శ్రీలలిత నృత్యాశాల ఆధ్వర్యంలో ఆదివారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం చండి హోమము వేదమంత్రోత్సవాల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ,జగద్గిరిగుట్ట ఎస్ఐ శేఖర్,యూత్ నాయకులు కొలుకుల జైహింద్ కార్పొరేటర్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యాలను తిలకించి చిన్నారులను అభినందించారు.ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు వారు మెమొంటోలను అందజేశారు. అనంతరం అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో శ్రీలలిత నృత్యాశాల గురువు లలిత,ఆలయ అర్చకులు,చిన్నారులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళామణులు ఘనంగా నిర్వహించారు. తంగేడు, గునుగు, బంతి, రకరకాల పూలు తీసుకువచ్చి బతుకమ్మలను ఎంతో అందంగా పేర్చి గౌరమ్మను నెలకొల్పి పూజించారు. సాయంత్రం వేళ వారివారి ప్రాంతాల్లో బతుకమ్మలను ఒక దగ్గరికి తీసుకువచ్చి, వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. సాంప్రదాయ పాటలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో వేడుకల ప్రాంగణాలు సందడిగా మారాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను బావితరాలకు అందించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం రామవరంలోని 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేసి, సద్దులను పంపిణీ చేసుకుని, పసుపుతో చేసిన గౌరమ్మను మహిళలు ఒకరికి మరొకరు ఇచ్చిపుచ్చుకున్నారు.

పచ్చదనం.. పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

- స్వచ్ఛత హి సేవలో. భాగంగా మొక్కలు చెత్తబుట్టల పంపిణీ

- 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పచ్చదనం.. పరిశుభ్రతను.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డురాంనగర్ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఇంటికో మొక్క, చెత్తబుట్టలను కౌన్సిలర్ వాణి విప్లవ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. చెత్తను చెత్త వాహనంలోనే వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కౌన్సిలర్ వాణి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ ఇంటితో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త వాహనంలోనే వేయాలన్నారు.వార్డును పరిశుభ్రంగా ఉంచుకోవడంలో వార్డు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఇంటికో మొక్కను నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు.మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు వర్కాల వెంకట్ కుమార్ గౌడ్, తొర్పునూరి బాబు గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్, చెరుకు శ్రీను గౌడ్, వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా విజయనగర్ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి నగర్ డివిజన్ విజయనగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బీసు వెంకటేశం గౌడ్ సందర్శించి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మండపాల కమిటీ సభ్యులు బీసు వెంకటేశం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్, స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు జల్లా లక్ష్మీ నాథ్, భాస్కర్ రావు, కృష్ణారెడ్డి, బాలు నేత, బత్తిని కిషన్ గౌడ్ తదితరులు హాజరయ్యారు

ఆర్ అండ్ బి ఏఈ అండ..!! జోరుగా మట్టి దందా..!!!

* కూసుమంచి మండలం నుంచి ఖమ్మం రూరల్ మండలానికి తరలింపు..
* ఏఈ పృథ్వీరాజ్ అండదండలతో అక్రమ రవాణా..
* మట్టి మాఫియా కు కొమ్ము కాస్తున్న ఏఈ పై తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు..





పాలేరు, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో నిర్వహించబడుతున్న నాలుగు వరుసల రహదారి పనుల లో భాగంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైయిన్ పనుల నిర్వహణలో ఏఈ పృథ్వీరాజ్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సైడ్ డ్రైన్ నిర్మాణ పనుల్లో భాగంగా జరుగుతున్న తవ్వకాల్లో బయటపడుతున్న మట్టిని అక్రమార్కులు ఇష్టారాజ్యాంగ తరలిస్తున్నఏఈ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా జరుపుతున్న తవ్వకాల్లో బయటపడుతున్న మట్టిని స్థానిక అవసరాల కోసం అక్కడే నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఉన్నా కూడా ఏఈ సంబంధిత గుత్తేదారుతో కుమ్మక్కై ఖమ్మం రూరల్ మండలం తెల్లారిపల్లికి మట్టి తరలిస్తున్న కూడా తనకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

* ఆదివారం అదను చూసి అక్రమ రవాణా..

ఈ మట్టి దందాకు రహదారులు భవనాల నిర్మాణ విభాగం ఏఈ పృథ్వీరాజ్ పరోక్షంగా సహకరిస్తున్నట్లు ప్రత్యక్షంగా తెలుస్తోంది. ఆదివారం అతను చూసి మరి ఈ అక్రమ రవాణా జరగడం అధికారుల సలహాలు సూచనలతోనే అక్రమార్కులు ఈ విధానంగా మట్టి తరలిస్తున్నారు అనే ఆరోపణలు తేటతెలమవుతున్నాయి. ఆదివారం సెలవు దినాలలో సంబంధిత సిబ్బంది సెలవులో ఉంటారని ఎవరైనా ఫిర్యాదు లేదా ఫోన్ చేసిన స్పందించడం ఆలస్యం అవుతుంది ఈ లోపల అక్రమార్కుల అవసరాలు కూడా తీరతాయని అధికారులే స్వయంగా సలహాలిస్తున్నట్లు వినికిడి.

* తక్షణమే చర్యలు తీసుకోవాలి..

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టితో నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చి అభివృద్ధి పరుగులు పెట్టిస్తుంటే అధికారుల తీరు అసహనానికి గురిచేస్తుంది. గుత్తేదారుకి కొమ్ము కాసి అక్రమంగా మట్టి తరలిస్తున్న పట్టించుకోకపోవడం పట్ల కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

* అవును.. తరలిస్తే తప్పేంటి...?
* ఆర్ అండ్ బి ఏఈ పృథ్వీరాజ్ సమాధానం..

పాలేరు నుండి ఖమ్మం రూరల్ మండలానికి టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సంబంధిత రహదారులు భవనాల శాఖ అధికారి ఏఈ పృథ్వీరాజ్ కు ఫోన్ ద్వారా ప్రభాతవార్త ప్రతినిధి సమాచారం అందించగా.. అవును మట్టి తరలిస్తే తప్పేంటి..? అక్కడ అదనంగా ఉంది కాబట్టే తరలిస్తున్నారు. అయినా మట్టి తోలుకుంటే మీకెందుకు అబ్బా.. నేను బండి మీద ఉన్నా...అంటూ నిర్లక్ష్యంగా ఫోన్ పెట్టేశారు.

అయ్యప్ప స్వాములకు స్పీకర్ బాక్స్లు బహుకరణ



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:పొనుగోడు గ్రామంలో అయ్యప్ప మాలధారణ వేసినా అయ్యప్ప భక్తులు ఇంచుమించు 100మందికి పైగా శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వరా ఆలయంలో ఉంటున్నా అయ్యప్ప మాలధారణ వారు రోజు అయ్యప్ప పూజకు , భజనకు ఇబ్బంది కలుగటంతో గణేష్ యూత్ కమిటీ, పొనుగోడు మెయిన్ రోడ్డు వారు చొరవ తీసుకొని 240w బోట్పార్టీపాల్ 600 ప్లస్, పెద్దస్పీకర్బాక్స్లు,వైర్లెస్మైత్ లు గురుస్వామి యర్రంశెట్టి. వెంకన్న కి గణేష్ యూత్ కమిటీ సభ్యులు అందించారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు కొమరాజు. లచ్చది స్వామి ,ఆసంతు.శివ స్వామి ,నక్క. సుధాకర్ స్వామి, మద్దెమడుగు. సైదులు స్వామి, యల్లావుల.దుర్గాప్రసాద్ స్వామి , అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఆయుధాలు, వాహనాలను జాగ్రత్తగా వినియోగిస్తూ ఆరోగ్యంగా, ఆనందంగా విధులు నిర్వహించాలి

* జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని డి ఎ ఆర్ హెడ్క్వార్టర్స్లో ఆయుధ, వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ ఐపీఎస్ పాల్గొని పోలీసు ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధుల్లో ఆయుధాలు, వాహనాలు ఎంతో కీలకమైనవని, వాటిని ఎల్లప్పుడూ అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు, ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఆనందకరమైన వాతావరణంలో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీలు లక్ష్మీనారాయణ, వినోద్ డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు మరియు సురేష్ సీఐ చంద్రబాబు, ఆర్ఐలు శ్రీనివాస్, లతీఫ్ఉద్దీన్ , ఎస్ఐ లు ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తజన సందోహం మధ్య కనకదుర్గమ్మ మండపం వద్ద అన్నదానం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి :సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో రామాలయం ఎదురుగా కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

* అంచనాలకు మించి భక్తుల రాక



అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో సందడిగా మారాయి. భక్తులు క్రమశిక్షణతో అన్నప్రసాదాన్ని స్వీకరించి, అమ్మవారికి కట్నకానుకలు సమర్పించి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు, భక్తులు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది.

సంజయ్ నగర్ సరస్వతీ నగర్ కాలనీలో వైభవంగా బతుకమ్మ వేడుకలు




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం:లక్ష్మీదేవి పల్లి మండలం సంజయ్ నగర్ గ్రామపంచాయతీ లో గల సరస్వతి నగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సవాల మధ్య ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్ ,సరస్వతి నగర్ కాలనీ వాసులు సుభాష్ , జ్యోతి బాస్ , శంకర్ , రాజు, యుగంధర్ , కృష్ణయ్య , మోతిలాల్, హరి , కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

సుందరగిరిలో ఘనంగా బతుకమ్మ తల్లి విగ్రహావిష్కరణ



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేళ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం ఒక అద్భుతమైన ఘట్టానికి వేదికైంది. గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. సుందరగిరి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో దాతల ఉదార సహాయ సహకారాలతో ఊరచెరువు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డిలు హాజరై వైభవంగా ఆవిష్కరించారు. మహిళలు బతుకమ్మ ఆడే చెరువు వద్ద వెలుగులతో నింపేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కూడా ఇదే శుభసందర్భంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మన గ్రామ సంస్కృతిని కాపాడుకుంటూ,అందరి సహకారంతో ఈ విశేష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని రకాలుగా సహకరించి,పెద్ద ఎత్తున తరలివచ్చి,విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,గ్రామ వార్డు సభ్యులు గిరబోయిన రవీందర్,శ్రీమూర్తి శ్రీనివాస్ ,పెసరు ప్రమీల శ్రీనివాస్,పెసరు రాధాకృష్ణ, మంతెన ప్రియాంక మహేందర్,కావాటి మంజుల అనిల్, వివిధ సంఘాల నాయకులు,ముఖ్యంగా మహిళలు,గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

స్వర్ణగిరిలో ధైర్యలక్ష్మి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (భూలోక వైకుంఠం)లో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, పాలు, పెరుగు తదితర పవిత్ర ద్రవ్యాలతో అభిషేకం గావించారు. అనంతరం ధైర్యలక్ష్మి అమ్మవారిని అష్టలక్ష్మి మంటపంలో కొలువుదీర్చారు.శ్రీ సూక్త హవనం జరిపి పూర్ణాహుతి గావించారూ .విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని,శ్రీవారి అష్టలక్ష్మి మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ధైర్యలక్ష్మి అమ్మవారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ ధైర్యలక్ష్మి అమ్మవారిని తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం పద్మావతి అమ్మవారిని దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీ ధైర్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.దసర శరన్నవరాత్రోస్థవాల్లో భాగంగా ధైర్యలక్ష్మి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు విశేషంగా నిర్వహించారు.

కొండాపూర్ లో బతుకమ్మ ఘాట్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్ ను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు.చిగురుమామిడి మండల కేంద్రంలోని దుర్గామాత వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ తో కలిసిప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే కేవలం పూల పండుగ కాదు,ఇది మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని,తెలంగాణ ఆడబిడ్డల ఐక్యతకు,మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడి పాడుతారు.ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ" అని అన్నారు.దీపావళి పండుగ నాటికి మండలంలోని ప్రతి గ్రామానికి హైమాక్స్ లైట్లు మంజూరు చేస్తానని,గ్రామాల్లో రాత్రి వేళల్లో చీకటి ఉండకుండా, ప్రజల భద్రత కోసం,పండుగ వెలుగుల కోసం ప్రతి గ్రామానికి హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ చౌటుప్పల్.. ప్రతి ఒక్కరి బాధ్యత:

- స్వచ్ఛత హి సేవలో. భాగంగా మొక్కలు చెత్తబుట్టల పంపిణీ
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: స్వచ్ఛ చౌటుప్పల్ మున్సిపాలిటీకీ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 9వ వార్డులో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు మొక్కలతో పాటు చెత్తబుట్టలను చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్, చేతులమీదుగా పంపిణీ చేశారు. ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీని పచ్చదనంతో పాటు పరిశుభ్రతగా ఉంచడం మనందరి బాధ్యత అన్నారు. పరిసరాల పరిశుభ్రతకు మహిళలు సహకరించాలన్నారు. ఇంట్లోని చెత్తను చెత్త వాహనంలోనే వేయాలని, తద్వారా మాట్లాడుతూ ఇంటితో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఇంటికో మొక్క చొప్పున తప్పనిసరిగా నాటుకోవాలన్నారు. ఒక్క నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూకట్పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు కూకట్పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు.ఈ వేడుకల్లో భారతీయ జనతా



పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దంపతులు, యామిని పాల్గొని బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములయ్యారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పండుగ వాతావరణం ప్రతిబింబించింది. సాంప్రదాయ పాటలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

భువనగిరిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :భువనగిరి జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి 23వ వార్డులో కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే ఈ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు బతుకమ్మలను ఒకచోట పేర్చి ఆటపాటలతో సంబరాలను జరుపుకున్నారు ఇంకా భువనగిరిలోని అన్ని వార్డులలో కూడా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు

కన్నీటి ఇంటికి కొండంత అండ

*** వెంకటగిరిలో మానవత్వం చాటిన నేత చిలువేరు సమ్మయ్య గౌడ్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:కేసముద్రం మండలం, వెంకటగిరి గ్రామంలో విషాదం నెలకొంది. జనగాం యాకయ్య కొన్నేళ్ల క్రితం మరణించగా, తాజాగా ఆయన భార్య కవిత కూడా అనారోగ్యంతో మృతి చెందారు.దీంతో ఇద్దరు కుమార్తెలు అనాథలుగా మిగిలారు.విషయం తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే స్పందించారు. గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. శిథిలావస్థలో ఉన్న ఇంటిని చూసి చలించిపోయి, తక్షణ సాయంగా ఇంటిపై తాటిపత్రి కప్పించారు. అంతేకాకుండా అరక్వింటా బియ్యం, దశదిన కర్మకు ఆర్థిక సాయం అందజేశారు.చిన్న కుమార్తె చదువు బాధ్యత, భవిష్యత్తులో పెళ్లి బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి వెంకట్రావు, మాజీ సర్పంచ్ సుజాత యాకన్న, మాజీ ప్రజాప్రతినిధి మారం మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు పోల్సాని విక్రమ్, ఇంటికన్నె గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య, ఇంటికన్నె యూత్ అధ్యక్షుడు వర్ధంతి రంజిత్, కాంగ్రెస్ యువకులు జగదీష్, బానోతు అమిలాల్, అంబాల శరత్, జనగాం సాయికుమార్, పందుల రాజు, మల్లూరి రాజు, అశోక్, రాంపల్లి వెంకన్న, నల్లమాస ఉప్పలయ్య, మిట్టకడుపుల యాకయ్య,కత్రి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాధవరం స్వాతి



కూకట్‌పల్లి,ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళల ఆటపాటలు, కోలాటాలతో ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాధవరం రామారావు సతీమణి మాధవరం స్వాతి పాల్గొని బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

పూల సింగిడికి ఘనంగా వీడ్కోలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ పట్టణంలో సద్దుల బతుకమ్మ నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సంబురంగా జరుపుకున్నారని తెలిపారు. మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిరీష ఐసిడిఎస్ జిల్లా అధికారి,మున్సిపల్ వైస్ చైర్మన్ సుర్ణపు సోమయ్య, మున్సిపల్ కమిషనర్ ఎం. వినోద్ కుమార్, కలెక్టరేట్,మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులు, 36 వార్డుల కౌన్సిలర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

పాలపిట్టను బంధిస్తే చట్టపరమైన చర్యలు



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: దసరా పండుగ సందర్భంగా పోలీస్ , అటవీ శాఖలు సంయుక్తంగా కలిసి సంప్రదాయంగా పాలపిట్టను దర్శించుకోవాలనే ఉద్దేశంతో దానిని పట్టుకోవడం బోనులో బంధించడం హింసించడం , వేటాడడం వంటి చర్యలకు పాల్పడవద్దనిరంగారెడ్డి జిల్లా అటవీ అధికారి శివ ఆశీష్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలపిట్ట (ఇండియన్ రోల్లర్) వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని షెడ్యూల్-II కింద రక్షణ పొందుతున్న వన్యపక్షి వన్యపక్షులను వేటాడడం పట్టుకోవడం లేదా బంధించడం చట్టవిరుద్ధం నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలు పక్షులను స్వేచ్ఛగా జీవించనివ్వాలని వాటి సంరక్షణకు సహకరించాలని అటవీశాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు గాయపడిన , బంధించబడిన వన్యపక్షులు కనిపించినట్లయితే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

పూల జాతరతో పులకించిన మహబూబాబాద్

*** ఎన్టీఆర్ స్టేడియంలో బతుకమ్మ సంబురం**





మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా, మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి పాల్గొన్నారు.మహిళలతో కలిసి, వారు బతుకమ్మ ఆడి, సందడి చేశారు. రంగురంగుల బతుకమ్మలతో స్టేడియం మొత్తం పూల జాతరను తలపించింది. మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఐక్యతకు, ఆత్మగౌరవానికి నిదర్శనమని కొనియాడారు. ఆడబిడ్డలందరికీ, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు,పెద్దసంఖ్యలో మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు భువనగిరి నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగాయి. వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మహిళలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణతో పాటు వివిధ వార్డులు, కాలనీల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో పాలుపంచుకున్నారు. బతుకమ్మ పాటలు, ఆటలతో ఆయా ప్రాంతాలు సందడిగా మారగా, మహిళలు సంప్రదాయబద్ధంగా పూల బతుకమ్మలను పేర్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొనడంతో స్థానికంగా పండుగ సందడి మరింత కనిపించింది. ఈ కార్యక్రమాలలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి వాణి రవికుమార్ రాష్ట్ర నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డివలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు జానకి రాములు స్థానిక సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి ఉపసర్పంచ్ మాధవి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

పూలతో ప్రకృతి పూజ.. ముదిమాణిక్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో అత్యంత ఘనంగా,కన్నుల పండువగా జరిగాయి. తీరొక్క పూలతో ప్రకృతిని పూజించే ఈ వేడుకలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామంలోని మహిళలంతా కలిసి తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రకరకాల పూలతో అందంగా, అట్టహాసంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. గ్రామ వీధుల గుండా బతుకమ్మలతో మహిళలు సాగిన ఊరేగింపు పండుగ వాతావరణాన్ని తలపించింది. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువతులు బతుకమ్మ చుట్టూ చప్పట్లు కొడుతూ, భక్తిశ్రద్ధలతో గౌరమ్మను కొలుస్తూ పాడిన బతుకమ్మ పాటలు గ్రామంలో మార్మోగాయి.చివరిగా గ్రామంలోని జలవనరుల వద్ద బతుకమ్మలను సాగనంపారు (నిమజ్జనం చేశారు). ఈ వేడుకలు గ్రామంలో పండుగ శోభను తెచ్చిపెట్టాయి.

రాజర్షి షా గూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం



దిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :రాజర్షి షా గూడ గ్రామాన్ని అన్ని రకాల మౌలిక వసతులతో జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడతామని తెలిపారు.ఆదివారం ఆదిలాబాదు గ్రామీణ మండలం రాజర్షి షా గూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన తొలి సేవా కార్యక్రమానికి కలెక్టర్ స్వయంగా హాజరు కావడంతో గ్రామస్థుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.మెగా ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ స్వచ్ఛంద కార్యకర్తలు శిబిరంలో సేవలందించారు. అనంతరం గ్రామస్తులు,అధికారులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు.గ్రామ పర్యటనలో భాగంగా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనుల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత ప్రమాణాల మేరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్ భూమిపూజ చేశారు. గ్రామ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా రహదారి నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ అధ్యక్షులు డా. క్రాంతి కుమార్, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ సింగ్ రాథోడ్, డీఏం అండ్ హెచ్ఓ సాధన, సంక్షేమ శాఖ ల అధికారులు మనోహర్, సునిత, తహశీల్దార్ గోవింద్, సర్పంచ్ లక్ష్మిబాయి, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ కుంటలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

జనగామ, ప్రజాస్ఫూర్తి: జిల్లా కేంద్రం లోని బతుకమ్మ కుంటలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సం ప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుక మ్మ పండుగను పురస్కరించుకుని మ హిళలు రంగురంగుల పూలతో బతుక మ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొ న్నారు. బతుకమ్మ పాటలు, ఆటపాట లతో బతుకమ్మ కుంట పరిసరాలు సం దడిగా మారాయి. ఈ వేడుకల్లో ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి, మున్సి పల్ కమిషనర్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిల ర్లు, సంబంధిత అధికారులు, మున్సిప ల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలు తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత కు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలు స్తాయని, మన సంస్కృతి, సంప్రదా యాలను భావితరాలకు అందించడం లో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషి స్తాయని పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ సద్దుల బతు కమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు

*** బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చందశేఖర్**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలి చంద్రశేఖర్ భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సద్దుల బతుకమ్మ ప్రత్యేకంగా నిలుస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా నియోజకవర్గంలో ప్రజలు బతుకమ్మ విజయదశమి పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అక్రమాలు

*** అర్హులకు అన్యాయం.. లబ్ధిదారుల నుంచి లంచాల వసూళ్లు**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన నిరుపేదలను పక్కనపెట్టి, డబ్బులు ఇచ్చిన వారికే ఇళ్లు మంజూరు చేస్తున్నారని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నట్లు పొనుగోడు గ్రామ ఉపసర్పంచ్ జోగు అరవిందర్‌రెడ్డి తెలిపారు.మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఒక్కో లబ్ధిదారుడి నుంచి రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలు ఉన్నప్పటికీ, వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా డబ్బులు చెల్లించిన వారికే ఇళ్లు మంజూరు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయన్నారు.

*** బిల్లుల మంజూరుకూ డబ్బుల డిమాండ్**



ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల నుంచి బిల్లులు సకాలంలో విడుదల కావాలంటే అధికారులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని కొందరు మధ్యవర్తులు ,అధికారుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అరవిందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా ఇళ్లు అందించాలనే లక్ష్యంతో పథకాన్ని అమలు చేస్తుంటే, క్షేత్రస్థాయిలో కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణం పూర్తికాకముందే బిల్లుల కోసం డబ్బులు డిమాండ్ చేయడంపై లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకత పాటించి, నిజమైన అర్హులకు న్యాయం చేయాలని, ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

గాంధీనగర్‌లో భక్తిపారవశ్యం వెల్లివిరిసింది



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాంధీనగర్‌లో భక్తిపారవశ్యం వెల్లివిరిసింది. నవరాత్రుల 8వ రోజును పురస్కరించుకుని అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో కౌన్సిలర్ చేగూర్ లక్ష్మి ప్రసన్న వేణుగోపాల్ ఆధ్వర్యంలో శ్రీ చండీ హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. హోమ గుండం వద్ద అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అమ్మవారి కృపాకటాక్షాల కోసం ప్రార్థించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకకు స్థానిక ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వం, మాజీ చైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీ రవీందర్లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కౌన్సిలర్ చేగూర్ లక్ష్మి ప్రసన్న వేణుగోపాల్ దంపతుల అధ్వర్యంలో భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వేడుకల్లో చేగూరి శ్రీనివాస్, మలగారి సత్యనారాయణ, కోన దేవయ్య, మిర్యానం ప్రదీప్, రెడ్డి రమేష్, అభిలాష్, శ్రీశైలం (లడ్డు), ప్యాట ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, అంతటి కోటిలింగం గౌడ్, రఘునాథ్ యాదవ్, శ్రీకాంత్, చరణ్, నిఖిల్, సాయి, సిటీ కేబుల్ ముత్యాలు, మాలచలం భిక్షపతి, మురళి, రామేశ్వర్ రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ గోపాల్ అరవింద్, సందీప్ లతో పాటు స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:ఆధ్యాత్మికతకు, సేవాభావానికి ప్రతీకగా నిలిచే అన్నదాన కార్యక్రమం 15వ వార్డు శ్రీనివాస కాలనీలోని దుర్గామాత మండపం వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో చేపట్టిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించింది.ఈ అన్నదాన కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ మరియం బేగం సాదిక్ అన్నదాతగా వ్యవహరించి, సేవా భావాన్ని చాటుకున్నారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు పరస్పర ప్రేమాభిమానాలను బలపరుస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వం అప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు మురళి మోహన్ (అప్పీ), కొప్పునూరి ప్రవీణ్,బాలరాజ్, పెంటయ్య, రఘు నాయక్, కేకే కృష్ణ, అశోక్, సీతారాం,గిన్నె రాజు ప్రభాకర్, జగ్గు బీరప్ప, మహమూద్, అనిల్, రాము, మహమ్మద్ చంద్రకాంత్, నారాయణ హాజీ, శరత్, యాదగిరి, అఖిల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణ పనులను పరిశీలించిన

*** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:పెన్‌పహాడ్ మండలంలోని లింగాల గ్రామంలో నిర్మాణ పనులు జరుగుతున్న శివాలయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సందర్శించి, ఆలయ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులు ఏమున్నాయనే విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా పూర్తి చేయాలని సూచించారు.గ్రామాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు, ప్రజల విశ్వాసాలకు ప్రతీకలుగా నిలిచే దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శివాలయం నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు మరింత ఆధ్యాత్మిక ప్రశాంతత కలుగుతుందని, భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. లింగాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేణారెడ్డి ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న ఆయన, ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

పండగ వేళ ఆర్టీసీ టికెట్ ధరల్ని రెట్టింపు చేశారు

*** భారాస నేత హరీశ్‌రావు ధ్వజం**



హైదరాబాద్: బతుకమ్మ, దసరా పండగల వేళ ఆర్టీసీ టికెట్ ధరల్ని రెట్టింపు చేసి రాష్ట్ర ప్రభుత్వం.. ప్రజలను నిలువు దోపిడీ చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో విమర్శించారు. ''బతుకమ్మ, దసరా పండగల వేళ ప్రజలకు ప్రభుత్వం కానుకలు ఇవ్వాలి. కానీ, రేవంత్‌రెడ్డి ఆర్టీసీ ధరలు పెంచి ప్రయాణికుల జేబులకు చిల్లులు పెట్టారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు రూ.230 ధర ఉంటే దాన్ని ఏకంగా రూ.400కు పెంచారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ.220 ఉంటే.. దాన్ని రూ.290 చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మార్గాల్లో టికెట్ ధరల్ని రెట్టింపు చేసి పండగ సంబరం లేకుండా చేశారు'' అని ఆరోపించారు.

*** మహాలక్ష్మి, ప్రత్యేక బస్సుల నిర్వహణలో లోటుపాట్లు లేవు: టీజీఎస్ఆర్టీసీ**

మహాలక్ష్మి పథకం, దసరా పండగ ప్రత్యేక బస్సుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేవని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. పండగల సమయాల్లో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా టికెట్ ధరల నియంత్రణ, నిర్ణయాలు 2003 సంవత్సరానికి చెందిన జీవో ఆధారంగా నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. దసరా పండగ వేళ బస్సు సర్వీసులను తగ్గించలేదని.. ప్రత్యేకంగా 7 వేల అదనపు బస్సులను ఏర్పాటు చేశామని తెలిపింది. ఈ నెల 10వ తేదీ నుంచి ఇప్పటివరకు కేటాయించిన అదనపు బస్సుల్లో 97% సర్వీసులను ఉన్నతాధికారుల పర్యవేక్షణలో విజయవంతంగా నడిపించినట్లు వెల్లడించింది.


మూడు సంవత్సరాల్లో నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు

*** ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



ప్రజాస్ఫూర్తి,భైంసా: తాను ఎమ్మెల్యే కాగానే మొట్టమొదట పని ప్రారంభించింది, సిరాల ప్రాజెక్టు పునర్నిర్మాణమేఅని,సంవత్సరం లోపు 12 కోట్ల రూపాయలు నిధులతో పరిపూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తున్నామమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్అన్నారు. ఆదివారం భైంసా మండలంలోని సిరాల గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో ఐకెపి భవన నిర్మాణాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీ వర్షాలతో సిరాల ప్రాజెక్టు కట్ట తేగినపుడు తాను రావడం జరిగిందని, ఎమ్మెల్యే కాగానే పనులు పూర్తి చేసిన విషయాన్ని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో అప్పటి పాలకులు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ప్రస్తుతం ఇబ్బందులు అవుతున్నాయన్నారు. హామ్ పథకంలోనియోజకవర్గం మొదటి దశలో 230 కిలోమీటర్ల పొడవున రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వ హాయంలో పది సంవత్సరాలుగా ఇండ్లు మంజూరు చేయకపోవడంతో ప్రతి గ్రామం నుండి ఇందిరమైన ఇవ్వాలని పెద్ద మొత్తంలో వినతులు వస్తున్నాయని ప్రభుత్వం మొదటి దఫాలో 3500 ఇచ్చి,, రెండవ దశలో 1000 మాత్రమే మంజూరు చేసిందన్నారు. అయినా పేదలకు తన కోటలో ఇండ్లు మంజూరు చేస్తానని చెప్పారు. గ్రామస్తుల కోరిక మేరకు సిరాల ప్రాజెక్ట్ ద్వారా రబీ పంటకు సాగు నీరు అందించే విషయమై అధికారులతో మాట్లాడటం జరుగుతుందన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యా వైద్యం సాగునీరు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని, తాను ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినప్పటికీ, అందరికంటే ఎక్కువ నిధులు తెచ్చానన్నారు.కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ కదం సునంద సంబాజీ పటేల్,తో పాటు, ఎం. పి. వో ప్రదీప్ ఏపీఎం రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,సర్పంచ్ లు పండిత్ రావ్ పటేల్, సిరం సుష్మరెడ్డి, సిరం రాజమణి శ్రీనివాస్, మారుతి, సుధాకర్, నాయకులు సదాశివ్, బాలాజీ పటేల్, మోహన్ పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు

15వ డివిజన్‌లో కోతుల పట్టివేతకు బోన్ల ఏర్పాటు



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం 15వ డివిజన్‌లో కోతుల సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. కోతుల పట్టివేత కోసం రామవరం సింగరేణి ఆటోమొబైల్ వర్క్‌షాప్‌లో ఆదివారం బోన్లను ఏర్పాటు చేసినట్లు కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ తెలిపారు.రామవరం ప్రాంతంలోని వివిధ కాలనీల్లో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలువురిపై కోతులు దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, మేయర్ మూడు గణేష్‌ల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు అందజేసినట్లు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో చర్చించి కోతుల పట్టివేత కార్యక్రమానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. డివిజన్‌లో కోతుల సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే లక్ష్యమని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నట్లు కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, జవాన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మంజ్రీ గ్రామంలో వేద సీడ్స్ 'గౌతమి గోల్డ్' పత్తి క్షేత్ర ప్రదర్శన

*** అధిక దిగుబడిపై రైతుల హర్షం**



ప్రజాస్ఫూర్తి,భైంసా:నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మంజ్రీ గ్రామంలో ప్రముఖ విత్తన సంస్థ వేద సీడ్స్ ఆధ్వర్యంలో 'గౌతమి గోల్డ్' పత్తి రకంపై నిర్వహించిన క్షేత్రస్థాయి ప్రదర్శనకు రైతుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన రైతు దొంకేశ్వర్ మల్లేష్ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి సుమారు 300 మంది రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వేద సీడ్స్ రీజినల్ మేనేజర్ రామ్మోహన్ మాట్లాడుతూ. గత 12 సంవత్సరాలుగా వేద సీడ్స్ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తూ వారి నమ్మకాన్ని చూరగొంటోందని పేర్కొన్నారు. 'గౌతమి గోల్డ్' పత్తి రకం ప్రత్యేకతలను వివరిస్తూ.ఈ రకం అధిక బరువు కలిగిన పెద్ద కాయలను ఇస్తుందని, రసం పీల్చే పురుగులు మరియు గులాబీ రంగు పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. అలాగే తక్కువ కాలపరిమితిలో అధిక దిగుబడిని అందిస్తూ,రైతులకు రెండో పంట సాగు చేసుకునేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కనకదుర్గ ట్రేడర్స్ అధినేత, డిస్ట్రిబ్యూటర్ రాజశేఖర్ సేట్ మాట్లాడుతూ.ప్రస్తుత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ గౌతమి గోల్డ్ పంట ఆశాజనకంగా ఎదిగిందని, ఎకరాకు సుమారు 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటను స్వయంగా పరిశీలించిన రైతులు పంట తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ తాళ్ల మారుతి,వేద సీడ్స్ ప్రతినిధులు ప్రశాంత్, మహేష్, వెంకటరమణ కనకదుర్గ రాజు, భాగ్యలక్ష్మి టెండర్స్ మహిపాల్ రెడ్డి, లతో పాటు మాజీ సర్పంచ్ రాందాస్ పోతన్న, రమేష్, హన్మాండ్లు, డొంకేశ్వర్ మల్లేష్, రవి పటేల్ పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ వాటా నీటిని వాడుకోని ప్రభుత్వం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఆయనతో పాటు పాల్గొన్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు తదితరులు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావట్లేదని, ఏంచేయాలో దిక్కుతోచక ఈ ప్రభుత్వం చేతులెత్తేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు కేవలం స్కాములు, వాటాల కొరకే పనిచేస్తున్నరని, ఈ రాష్ట్రంలో కరువు పరిస్థితి స్పష్టంగా కనపడుతుందని తెలిపారు. తెలంగాణ నుంచి పారుతున్న నీళ్లతోనే ఆంధ్ర లబ్ధిపొందుతుందని, ఇప్పటివరకు కృష్ణలో మనం 18 టిఎంసి ల నీళ్లు కూడా వాడలేదని అన్నారు. కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేస్తే ప్రతీ చెరువు మత్తడి దునికేదని, తెలంగాణ ప్రాజెక్ట్ లు అన్నీ నిండుకుండలా ఉండేవని,గోదావరి నుండి 250 టిఎంసిలు నీళ్లు ఎత్తుకునే వాళ్లమని చెప్పారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ కు కరువు అనేదే లేకుండే, కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేది, కేవలం ఈ ప్రభుత్వం నిరక్ష్యం వల్లనే కరువు పరిస్థితి దాపురించిందని విమర్శించారు. సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుకు తట్టెడు మట్టి, మాలు అవసరం లేకుండానే ప్రారంభించవచ్చని.ఎన్ లినో వస్తదని ఏడాది ముందునుంచే నిపుణులు చెబుతున్నారని, ముందే తెలిసి కూడా ఈ ప్రభుత్వం ఏంపట్టనట్టు నిద్రావస్థలో ఉన్నదని చెప్పారు. యాదాద్రి ఫవర్ ప్లాంట్ విషయంలో వాళ్లు మాట్లాడేవన్నీ పచ్చి అబద్దాలని, అధికారుల నిర్లక్ష్యం ఉంటే తెలిసిన వెంటనే మెమోలు ఇవ్వొచ్చుకదా,ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులను బలిచేసే కుట్రలు చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రయివేట్ బొగ్గు కమిషన్లకు ఆశపడి సింగరేణిని బదనాం చేస్తున్నారని చెప్పారు.ఈ కరువుకు ఎల్ ని నో కారణం కాదు.. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని , మీకు చేతకాకపోతే మాకు అప్పగించండి.. విద్యుత్, నీళ్లు ఎట్లా ఇవ్వొచ్చో చూపిస్తామని సవాల్ విసిరారు. మన రాష్ట్ర వనరులను దోచి పరాయి రాష్ట్రాన్ని బాగు చేసేందుకే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

పూలను పూజించే సంస్కృతి బతుకమ్మ

*** మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాడిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని ఆదివారం పాపన్నపేట మండలం కుర్తివాడ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని,మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు.రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటి చెబుతాయని తెలిపారు.అనంతరం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్‌రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పెద్దలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూలను పూజించే సంస్కృతి బతుకమ్మ

*** మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాడిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని ఆదివారం పాపన్నపేట మండలం కుర్తివాడ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని,మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు.రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటి చెబుతాయని తెలిపారు.అనంతరం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్‌రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పెద్దలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూల సిరుల ప్రాకారం

సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం వివిధ ప్రాంతాల్లో వినూత్న బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో 24 అడుగుల ఎత్తు, 10 అడుగుల వెడల్పుతో తయారు చేసిన బతుకమ్మ కనువిందు చేసింది. దీని తయారీలో రెండున్నర క్వింటాళ్ల పూలు వినియోగించారు. ఖమ్మం జిల్లా తల్లాడ శ్రామికులు మూడు రోజులు కష్టపడి దీనికి కళాత్మక ప్రాణం పోశారు. ఇందులో కురవి వీరభద్రస్వామి, దుర్గామాత, కాకతీయ తోరణం, పాలపిట్ట, తెలంగాణ తల్లి తదితర చిత్రాలను అంతర్భాగం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డోర్నకల్ తహసీల్దార్ రాఘవరెడ్డి రూపకల్పన చేయించిన ఈ భారీ బతుకమ్మని ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

ఐదోసారి జోడీ కుదిరిందా?

రజనీకాంత్ హీరోగా నటించిన జైలర్ 2 మూవీ ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. జైలర్ 2 సెట్స్‌పై ఉండగానే ధర్మన్ సినిమాను అంగీకరించారు రజనీకాంత్. కమల్‌హాసన్ నిర్మిస్తున్న ఈ సినిమాకు అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో వయలెంట్ డాక్టర్ పాత్రలో రజనీకాంత్ కనిపించబోతున్నారు. ధర్మన్‌లో లేడీ సూపర్‌స్టార్ నయనతార ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. పాత్రకు ఉన్న ఇంపార్టెన్స్‌తో పాటు రజనీ సినిమా కావడంతో నయన్ ఓకే చెప్పిందని అంటున్నారు. త్వరలోనే ధర్మన్ సెట్స్‌లో నయనతార అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. కాంబినేషన్‌లో ఇప్పటివరకు నాలుగు సినిమాలు వచ్చాయి. ధర్మన్‌తో ఐదోసారి వీరిద్దరు జోడీ కట్టబోతుండటం గమనార్హం.



ప్రభాస్ స్పిరిట్ వాయిదా

రెబెల్ స్టార్ ప్రభాస్ , డైరెక్టర్ సందీప్ వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న స్పిరిట్ మూవీ వాయిదాపడింది. వచ్చే ఏడాది మార్చి 5న రిలీజ్ కావాల్సిన ఈ సినిమా 2027 అక్టోబర్ 29న రిలీజ్ కానుందని మేకర్స్ వెల్లడించారు.ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా డైరెక్టర్ సందీప్ వంగా తెరకెక్కిస్తోన్న ఈ సినిమా లో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా కనిపించబోతుంది. వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నారు. రిలీజ్ డేట్‌తో పాటు ప్రభాస్ కొత్త పోస్టర్‌ను సందీప్ వంగా అభిమానులతో పంచుకున్నారు. క్యాప్, కళ్లద్దాలు ధరించి గడ్డంతో సీరియస్ లుక్‌లో ఈ పోస్టర్‌లో ప్రభాస్ కనిపిస్తున్నారు. స్పిరిట్ కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫౌజీ కోసమే స్పిరిట్ మూవీని వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతోన్న ఫౌజీ మూవీ డిసెంబర్‌లో రిలీజ్ కావాల్సింది. కానీ షూటింగ్, పోస్ట్‌ప్రొడక్షన్ పనుల డిలే వల్ల ఈ హిస్టారికల్ మూవీ అనుకున్న టైమ్‌కు ప్రేక్షకుల ముందుకు రావడం కష్టంగా మారింది.



వాట్ నెక్స్ట – స్టార్ హీరోయిన్ల

కొత్త సినిమా కబురు ఎప్పుడు?

సినిమా ఇండస్ట్రీలో హీరోలతో పోలిస్తే హీరోయిన్ల కెరీర్ భిన్నంగా సాగుతుంటుంది. హీరోలు రెండు, మూడేళ్లకు ఓ సినిమా చేస్తే హీరోయిన్లు మాత్రం ఏడాదిలోనే నాలుగైదు సినిమాలతో అభిమానులను పలకరిస్తుంటారు. అందాల నాయికల చేతిలో ఎప్పుడూ ఓ కొత్త సినిమా ఉండాల్సిందే. చిన్న గ్యాప్ ఇచ్చినా అవకాశాలు చేజారిపోతుంటాయి. అందుకే కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే వీలైనన్ని ఎక్కువ అవకాశాలు దక్కించుకోవాలని స్టార్ హీరోయిన్లు కలలు కంటుంటారు. కానీ తిరుగులేని క్రేజ్, స్టార్‌డమ్ ఉన్న కొందరు నాయికలు టాలీవుడ్‌కు గ్యాప్ ఇస్తున్నారు. ఇతర భాషల్లో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ తెలుగులో కొత్త సినిమా కబురు వినిపించే విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఆ హీరోయిన్లు ఎవరంటే?...

తమన్నా పేరు వినిపించడం లేదు...

మిల్కీ బ్యూటీ తమన్నా తెలుగు సిల్వర్‌స్క్రీన్‌పై కనిపించి ఏడాదిన్నరదాటిపోయింది. టాలీవుడ్‌కు తమన్నా టాటా చెప్పేసినట్లే కనిపిస్తుందని ప్రచారం జరుగుతోంది. తెలుగులో కమ్‌బ్యాక్ ఇవ్వడానికి మిల్కీ బ్యూటీ చాలానే ప్రయత్నాలు చేస్తోన్నట్లు సమాచారం. హీరోయిన్‌గానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేయడానికి రెడీగా ఉన్నట్లు హింట్ ఇస్తోంది. కానీ తెలుగు దర్శకులు తమన్నా వైపు కన్నెత్తికూడా చూడటం లేదని టాక్. ఇటీవలే విడుదలైన బాలీవుడ్ మూవీ వాన్ సక్సెస్‌తోనైనా తమన్నాకు తెలుగులో అవకాశం వస్తుందో లేదో చూడాల్సిందే?



అనుష్క అలా...భాగ్యశ్రీ ఇలా...

ఒకప్పుడు టాలీవుడ్‌లో యంగ్ హీరోయిన్లకు స్ఫూర్తిగా నిలిచింది అనుష్క. లేడీ ఓరియెంటెడ్ మూవీస్, కమర్షియల్ సినిమాలతో వరుసగా హిట్లు అందుకుంది. కానీ అదంతా గతం. ఇప్పుడు అనుష్కతో సినిమా చేయడానికి దర్శకనిర్మాతలు ఎవరూ సిద్ధంగా లేరు. గత ఏడాది క్రిష్ డైరెక్షన్‌లో వచ్చిన ఘాటీ అనుష్క చివరి మూవీ. ఈ సినిమా రిలీజై ఏడాది దాటినా అనుష్క నుంచి కొత్త సినిమా కబురు మాత్రం రాలేదు. ఫ్లాపుల్లో ఉన్న టైమ్‌లో గ్యాప్ లేకుండా తెలుగులో సినిమాలు అంగీకరించింది భాగ్యశ్రీ బోర్సే . గత ఏడాది మూడు సినిమాలు చేసింది. లెనిన్ మూవీతో కెరీర్‌లో తొలి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. హిట్టు దక్కిన తర్వాత రూటు మార్చింది. తెలుగు సినిమాలకు గ్యాప్ ఇచ్చి తమిళం, మలయాలంలో బిజీ అవుతోంది.



తొమ్మిది నెలలు....

మృణాల్ ఠాకూర్ కొత్త సినిమా ఒప్పుకొని తొమ్మిది నెలలు దాటిపోయింది. దక్షిణాదిలో ఆమెకు మంచి స్టార్‌డమ్, ఫేమ్ ఉన్నాయి. అయినా ఈ బ్యూటీ తెలుగు సినిమాలకు గ్యాప్ ఇవ్వడం అభిమానుకు అంతుపట్టడం లేదు. సీతారామం సినిమాతో తెలుగులో ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మకు భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్‌తో అవకాశాలు వచ్చాయి. కానీ సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. గ్లామర్ రోల్స్ దూరంగా ఉంటోంది. ఈ ఏడాది అడివిశేష్ డెకాయిట్‌లో తల్లి పాత్రలో కనిపించింది. ఇందులో మృణాల్ నటనకు ప్రశంసలు దక్కాయి. డెకాయిట్ తర్వాత మృణాల్ నెక్స్ట్ తెలుగు మూవీ కోసం అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

కోలీవుడ్‌లో బిజీ కానీ...

అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా పేరుతెచ్చుకుంది శ్రీలీల. అంతే త్వరగా ఈ ధమాకా బ్యూటీ కెరీర్ డౌన్‌ఫాల్ అయ్యింది. నాలుగేళ్ల వ్యవధిలోనే తెలుగులో పదకొండు సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో జోడీకట్టింది. కానీ ఈ అమ్మడికి అదృష్టం మాత్రం కలిసిరాలేదు. భగవంత్ కేసరి, ధమాకా మినహా మిగిలిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టాయి. ఈ డిజాస్టర్లతో శ్రీలీల తెలుగు కెరీర్ డైలమాలో పడింది. తెలుగులో చివరగా ఉస్తాద్ భగత్‌సింగ్‌లో హీరోయిన్‌గా నటించింది. ఉస్తాద్ రిలీజై ఆరు నెలలు దాటిపోయినా తెలుగులో కొత్త సినిమాపై సంతకం చేయలేదు శ్రీలీల. టాలీవుడ్‌లో శ్రీలీల నెక్స్ట్ మూవీని ఎప్పుడూ అనౌన్స్‌చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. తెలుగు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన శ్రీలీల తమిళం, బాలీవుడ్‌లో మాత్రం బిజీగా ఉంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.